భానుప్రసాద్ 20వ కథ

# దక్షిణం వైపు వాటా

శృంగార కథా మాలిక

**రెండువిధాల చెడిన వాడిని రేవడి అన్నారు. మరి మూడువిధాల చెడిని వారి నేమంటారో అనుకొంది రామేశ్వరి. ఇదివరకటి ఇంట్లో ఉన్నప్పుడు తనకు రెండు ఇబ్బందులు– మొగుడితో, ఆ తర్వాత ఇంకోరకం మొగుడితో, ఇప్పుడు ఈ దక్షిణంవైపు వాటాకి మారాక మూడోది– స్వయంగా చెల్లెలితో.**

'అన్ని తగాదాలకు మూలకారణం తనకు పిల్లలు పుట్టకపోవడం' అది తన తప్పు ఎలా అవుతుంది? తను మామూలుగానే ప్రవర్తించింది. భర్తతో అన్యోన్యంగానే మసలుతోంది ఇప్పటికీ. పోనీ తన శరీర నిర్మాణంలోనో, హార్మోన్లలోనో లోపం ఉందనుకొన్నా, తనెలా బాధ్యురాలవుతుంది? 'నాకు ఫలానా విధంగా చెయ్యి' అని తనేమైనా వెళ్ళి దేవుణ్ణి అడిగిందా? అసలు డాక్టరు దగ్గర కెళ్ళి పరీక్షలు చేయించుకొంటే తేలేది లోపం తనలో ఉందో, భర్తలో ఉందో. కానీ తన భర్త పరీక్షలు చేయించుకోనని మొండికేశాడు. అతనికి పరువు తక్కువట. వాళ్ళ వంశంలో అందరూ మగసిరి కలవారేనట. లోపం అంటూ ఉంటే తనలోనే ఉండాలిట.

'మీరూ, నేనూ ఇద్దరం పరీక్షలు చేయించుకొందాం. ఎవరిలో లోపం వుందో తేలిపోతుంది. అప్పుడు మాటలన్నా పడతాను' అంది తను.

'నా సగంతి నాకు తెలుసు. నీ సంగతి తెలుసుకోవాలాంటే నువ్వు చూపించుకో' అన్నాడు భర్త. 'వెళితే ఇద్దరమూ వెళదాం. నేనొక్కత్తినీ వెళ్లే కొచ్చిన్ లేదు' అని ఖరాఖండీగా చెప్పింది తను. భర్త ఊరుకున్నాడు.

పిల్లలు లేకపోతే పీడా పోయింది. 'మన తలరాత ఇంతే' అని సరిపెట్టుకుంది తను. కానీ భర్త అలా సరిపెట్టుకోలేదు. పెళ్ళయిన పన్నెండేళ్ళకి కొత్త పల్లవి ఎత్తుకొన్నాడు– మళ్ళీ పెళ్ళి చేసుకొంటాట్ట. 'నా జాతకంలో పిల్లలు వుడతారని ఉందిట. నీ వల్ల కలగలేదు కాబట్టి ఇంకో దాన్ని కట్టుకొంటాను' అన్నాడతను. 'నా దాంట్లోనూ ముగ్గురు పిల్లలని ఉంది. కాస్త ఓపిక పడితే మనకే కలుగుతారు' అంది తను.

'సరే ఈ ఏడాది చూద్దాం' అన్నాడు తను ఏదో పెద్ద దయతలచినట్లు.

తను ఊరెళ్ళి తల్లిదండ్రుల దగ్గిర మొరపెట్టుకుంది. తండ్రి రంకెలు వేశాడు. 'నువ్వు కంప్లెయింట్ ఇస్తే గవర్నమెంట్ ఉద్యోగం ఊడపీకి జైల్లో కూచోపెడతారు. వెధవ్వేషాలు వెయ్యొద్దని గట్టిగా చెప్పు' అంటూ.


తల్లిమాత్రం 'కంగారు పడకండి, ఆలోచిద్దాం' అంటూ ఊరుకోబెట్టింది. రాత్రి తండ్రికి హితబోధ చేస్తూంటే తన చెవిన పడిందిస "చిన్నదానికి పెళ్ళి చేయాలని చూస్తున్నాం. ఇప్పుడు ఇది కాపురం చెడగొట్టుకుని వచ్చి కూచుందంటే దాని పెళ్ళి కాదు. పైగా మనిషిపైన మనిషి భారం. అల్లుడికి జైలువాళ్ళు అన్నం పెడతారు. మరి దీనికి? మనమే పోషించాలి. మీరు పై ఏడాది రిటైర్ఫతారు. ఎల్లకాలం దీనికి తిండి పెట్టగలరా? మొగుణ్ణి వదిలేసి వచ్చాక ఇది ఎంతకాలం తిన్నగా ఉండగలదు? ఉప్పూ కారం తినే మనిషి. పన్నెండేళ్ళుగా సంసారానికి అలవాటుపడినది. ఎంతకాలం గట్టిగా నిలవగలదు? ఎవడో ఒకడు చెడగొడితే? పైగా ఓ విషయం గుర్తుంచుకోండి. అతను దీన్ని పొమ్మనటం లేదు.."

మర్నాడు తండ్రి "ఏదీ తొందరపడి చేయకూడదు. నువ్వు నాలుగు రోజలుండుక్కడ. నింపాదిగా ఆలోచిద్దాం" అన్నాడు. తర్వాత మళ్ళీ ఆ విషయం ఎత్తలేదు. తల్లి లోకరీతి తెలిసిన మనిషి. తను బయల్దేరి వచ్చేసే రోజున యధాలాపంగా అన్నట్లు చెప్పింది. "ఎలాగోలా నీ కడుపు పండితే చాలు. సమస్య తీరిపోతుంది. ఏదో ఒక దారి చూడు. మొగుడితో కాపురం ఎలాగూ చేస్తున్నావు కాబట్టి అల్లరిపడవు. ఇంగితం తెలిసిన వాళ్ళెవరూ ఇరుగూ, పొరుగూ లేరూ?"

తల్లిమాటలు తిరిగొచ్చిన నాలుగోజున అర్ధమయ్యాయి. ఎవరితోనైనా సంబంధం పెట్టుకొని, పిల్లల్ని కనమని తల్లి చెప్పిందా? నిజమేనా? కన్నతల్లి! కోపం వచ్చి తగ్గిన తర్వాత తల్లి తర్కంలో పొరపాటు లేదనిపించింది.

మొగుడు ఇంకోదాన్ని పెళ్ళిచేసుకొని ఇద్దర్నీ సమానంగా చూసుకొంటానని మాటిస్తున్నాడు. కానీ తనకు అది మింగుడు పడటంలేదు. భర్తను ఇంకో దానితో ఎందుకు పంచుకోవాలి? ఇద్దర్నీ సమానంగా ఎంతకాలం చూస్తాడు? పిల్లలు వుట్టాలని అంతగా తపించే వాడు, పిల్లల్నిచ్చిన భార్యనే నెత్తిమీద పెట్టుకుంటాడు. తను క్రమంగా పని మనిషి స్థాయికి చేరుకుంటుంది.

పిల్లలు వుట్టకపోడానికి కారణం భర్త లోపమే అయితే కొత్తగా వచ్చిన భార్యకూ పిల్లలు వుట్టరు. తన గతి చూసింది కాబట్టి అది ఎలాగోలా పిల్లల్ని కనలాని చూస్తుంది– ఇప్పుడు అమ్మ చెప్పిన మార్గంలోనైనా సరే, ఆ పనేదో తను ముందే చేసేస్తే సవతీరాదు, సవతి తప్పదారి పట్టే– అవసరమూ రాదు.





ఒకసారి అలా నిర్ణయించుకొన్నాక రామేశ్వరి చుట్టుపక్కల వాళ్ళ పై చూపు సారించింది. జాగ్రత్తగా పరిశీలించింది. 'ఒకవేళ వాళ్ళవల్ల పిల్లలు కలిగితే ప్రాబ్లెమ్స్ ఏమైనా ఉంటుందాని. మగా, ఆడా కలిస్తే బిడ్డకు ఎవరిపోలికైనా రావచ్చు. తన పోలిక వస్తే గొడవలేదు. ఒక వేళ తనతో కలిసిన వాడి పోలికవస్తే? తన భర్త ఫీచర్స్‌కి పూర్తిగా వ్యతిరేకం గా ఉంటే అనుమానం వచ్చేస్తుంది.

ఇలా లెక్కలు వేస్తూ పోగా మేడమీద వాటాలో వుండే కుర్రాడు పురుషోత్తంకూ, తన భర్తకూ కొన్ని పోలికలున్నాయనిపించింది. అతనితో సంబంధం పెట్టుకున్నా ప్రమాదం లేదు. కానీ అతను పది మందితో గొప్పగా చెప్పకుంటే? చెప్పేరకం కాదు. ఏడాదిగా తను చూస్తోందిగా. బుద్ధిమంతుడు. చెడు స్నేహాలు లేవు. కానీ, మరీ బుద్ధిమంతుడైనా కష్టమే. తన మనసులో భావాన్ని గ్రహించదు. సిగ్గు పడతాడు, బెదురుతాడు, ఫైనల్‌గా కావలసిన కార్యం జరగదు. అతనిలో తనపై ఇంట్రస్టు రగిలించాలి. తెగువ కలిగించాలి. తనపై ఇంట్రస్టు కలిగించాలంటే కష్టంకాదు. తన అందం ఎవరికైనా మతి పోగొడుతుంది. 'పెళ్ళయిపోయింది కదాని తనకేసి అంత శ్రద్ధగా చూడటం లేదు కాబోలు' అందాలు పరిచి చూపించాలి. ముగ్గులోకి దింపాలి.'

సాయంత్రాలు చల్లగాలి కోసం అన్నట్టు రామేశ్వరి మడత మంచం పెరట్లో వేసుకొని పడుకోవటం మొదలెట్టింది. భర్త రాత్రి ఎనిమిదిదాకా రాడు. కింద పక్కవాటాలో వాళ్లు ఊరెళ్ళారు. పైన పురుషోత్తం పక్కవాటా వాళ్లు ఖాళీచేసేశారు. కొత్తవాళ్ళు ఇంకా రాలేదు. అతను సాయంత్రం ఆరున్నర, ఏడుగంటలకు ఇంటికొస్తాడు.

అతను తన రూములో కూర్చున్నా కనబడే పొజిషన్‌లో మంచం వాల్చుకొని పల్చటి తెల్లటి చీరా, జాకెట్టు ద్వారా తన అందాల్ని విరజిమ్ముతూ వెల్లకితలా పడుకొనేది. చేతిలో పుస్తకం అడ్డుపెట్టుకొని కిటికీలోంచి అతను చూస్తున్నాడో లేదో గమనించేది. రెండోరోజు నుంచి అతను కిటికీ వదలకపోవడం గ్రహించి నవ్వుకొంది. చాటుగా చూడడం తప్ప అంతకంటే ధైర్యం చేయనందుకు తిట్టుకొంది.

'అతని తప్పేముంది? ఇన్నాళ్లూ తనకలాటి అభిప్రాయం లేదు కాబట్టి అతను అదోలా చూసినా కసిరేటట్టు చూసేది. ఈరోజు తన అవసరం కొద్దీరూటు మారిస్తే అతనూ మారాలనేముంది?' అని ఊరడిల్లింది. 'తను మారిందని అతనికి తెలియచేయడం ఎలా?' మర్నాటినుంచీ కాలు గోడకు తన్నిపెట్టో, కాలిమీద కాలు వేసుకొనో పడుకునేది. చూసే ఏంగిల్ కుదరడానికో ఏమో పురుషోత్తం గదిలోంచి బయటకు వచ్చి నిలబడేవాడు. అది గమనించనట్లుగా రామేశ్వరి కళ్ళు మూసుకుని పడుకునేది.

మూడోరోజున ఆమె ఛాతీమీద వేపకాయ ఒకటి పడింది. 'సినిమా తారలమీద ప్రేమకొద్దీ రాళ్ళు విసిరే అభిమానుల్లాగ ఈ కుర్రాడు చేతికి అందుబాటులోవున్న వేపకాయల్ని కోసి విసురుతున్నాడన్నమాట. అంటే ప్రేమ, కాయ విసిరేపాటి ధైర్యమూ కలిగేయన్న మాట' అనుకొని కళ్లు తెరిచి, వేపకాయ పట్టుకొని చూసి పైకి ఒక్కచూపు పారేసి ఆ కాయను జాకెట్లోకి దోపింది. తర్వాతిది ఎక్కడికి గురిపెట్టాడో, మోకాలిమీద తగిలింది. మరొకటి కాస్త పైన తగిలింది.

రామేశ్వరి లేచి అతని గది కెళ్ళింది.. పురుషోత్తం బెదిరి లోపలికి వెళ్ళి కూచున్నాడు. తలుపు తట్టింది.



భయపడుతూ బయటకు వచ్చాడు. కోపం ప్రదర్శిస్తూ "ఆడవాళ్ళని వేపకాయలేసి కొట్టడం మర్యాదా?" అని అడిగిందామె. అతను సంజాయిషీ ఏదో చెప్పబోతుంటే, ఆపి "సర్లెండి, జరిగిందేదో జరిగింది. మీ కాయలు మీరు తీసేసుకోండి" అంటూ దగ్గరగా వచ్చి రొమ్ము విరిచి నిలబడింది.

పురుషోత్తం కన్‌ఫ్యూజ్ అయి "అది మీరు... జాకెట్లో..." అంటున్నాడు. "ఇంకేం? చూశారుగా. చేయి పెట్ట తీసుకోండి" అంది బింకం చెడకుండా. అతను వణుకుతూనే పైట తొలగించి చెయ్యి లోపలికి పెట్టాడు. "కాయ గురించి వెతకమంటే మీరు చేస్తున్నదేమిటి? ఏమైనా అడ్డువస్తే ఒత్తేయడమేనా?" అంటూ గద్దించి "ఆగండి, మీ వరస చూస్తే బొత్తాలు తెంపేసేట్టున్నారు" అంటూ బొత్తాలు ఊడదీసింది. పురుషోత్తానికి అప్పటిక్కాని విషయం అర్థం కాలేదు. కాగానే రెండు చేతులా జాకెట్టు తెరిచేడు. వేపకాయ కిందపడిపోయింది. కానీ పురుషోత్తం పడిపోయిన కాయ గురించి పట్టించుకోలేదు. నిలిచిన వాటి పనిబట్టాడు'.

కాస్సేపు పోయాక 'ఇంకో కాయ కూడా విసిరేనుగా ఎక్కడ దాచారు?' అన్నాడు ధైర్యంగా.

"విసిరిన చోటే వెతుక్కో"

"బొందు ఊడి రావడం లేదు"

"ఆత్రగాడికి బుద్ధిమట్టు. గది లోపలికి తీసుకెళితే ముడివిప్పటం నేర్పుతా"

'పురుషోత్తం అన్నీ తర్వగా నేర్చుకున్నాడు. మొగుడితో మర్యాదగా, స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూనే వారానికోసారైనా తనతో కాళ్ళు కలిపేవాడు. రకరకాల భంగిమల్లో తాము క్రీడించినా తన కడుపు పండలేదు. తన దురదృష్టం. ఒకవేళ తనలోనే లోపం వుందేమో. లేక పురుషోత్తంలో కూడా ఉందేమో ఎవరికి ఎరుక? ఇలా ప్రతీ మగాడితో ప్రయోగాలు చేస్తూ పోవాలా?

ఈలోపుగా మొగుడుపెట్టిన ఏడాది గడువు పూర్తికావచ్చింది. అతను సంబంధాలు చూడటం మొదలెట్టాడు. ఇతవల పురుషోత్తం ఏకు మేకై కూచున్నాడు. జబర్దస్తీ చేస్తున్నాడు. వ్రతం చెడినా ఫలితం దక్కలేదు. పైగా ఇతనుచేసే హడావుడి నలుగురి కళ్ళల్లో పడుతుందన్న భయం ఒకటి పట్టుకొంది. ఇల్లు వదిలిపోతే ఇతనిపీడ వదులుతుందనిపించింది.

ఇల్లు అచ్చి రాలేదనీ, ఇల్లుమారితే పిల్లలు కలగవచ్చనీ మొగుణ్ణి పోరింది. అతను సరేనని ఈ ఇంట్లో దక్షిణంవైపు వాటాకు మార్చేడు. పురుషోత్తం గొడవ వదిలిందని సంతోషించింది. కానీ అతను ఇంటికి రావడం మానలేదు. ఫ్యామిలీ ఫ్రెండ్ కదా అన్నట్లు మొగుడు అభ్యంతరం పెట్టడం లేదు. తను పురుషోత్తానికి చెప్పింది. "ఇదివరకట్లా కాదు. ఈ ఇంట్లో ఎనిమిది వాటాలున్నాయి. ఎవరికంటైనా పడతాం. మా ఆయన ఆఫీసుకి దగ్గరవడంతో త్వరగా వచ్చేస్తున్నారు. ఇక నన్ను మర్చిపో" అని.

కానీ అతను వినలేదు. "అలా అయితే ఈ కాంప్లెక్సులోనే ఓ వాటా నాక్కూడా చూడు. ఏదైనా ఖాళీ అవగానే నాకు చెప్త వచ్చి చేరతాను. దగ్గరే ఉంటే అవకాశం చిక్కుతుంది. నిన్ను మర్చిపోవడం, వదిలిపెట్టడం అసంభవం" అన్నాడు.

తను సరేని ఊరుకుంది కానీ పురుషోత్తం తన భర్తకు చెప్పి ఉంటాడు. మొగుడికి ఈ మతలబులు తెలియవు కాబట్టి 'మంచి కుర్రాడు, ఏదైనా వాటా ఖాళీ అవగానే చెప్దాం' అన్నాడు.

ఇది ఇలా వుండగానే వుట్టింటి కెళ్ళినప్పుడు చెల్లెలు మల్లీశ్వరి భర్త కంటపడింది. 'బాగా ఎదిగి వచ్చిందే' అన్నాడు కళ్ళు ఎగరేస్తూ, అప్పుడే బుద్ధి పుట్టి ఉంటుంది– దాన్ని చేసుకొందామని. తన తల్లితో ఏం మాట్లాడేడో ఏమో, సంబంధాలు చూస్తాన

న్నాడేమో, దాన్ని ఇంటికి తీసుకొచ్చాడు. దానికి బట్టలు కొనిపెడుతున్నాడు. చిన్న చిన్న వస్తువులు కొనిచ్చి అలంకరించుకొని స్టైలుగా ఉండమంటున్నాడు. సినిమాలకీ వాటికీ తిప్పుతున్నాడు. ఇదంతా తల్లికి తెలియపరిచినా ఆవిడ జవాబు రాయలేదు. ఖర్చులేకుండా రెండో దానికి పెళ్ళవుతుందని ఆవిడ అంచనాయేమో. తన కడుపు పండలేదు కాబట్టి ఎవరో ఒకర్ని అల్లుడు కట్టుకోవడం ఖాయం. అదేదో తన రెండో కూతుర్నే కట్టుకుంటే ఖర్చు కలిసి వస్తుంది. ఆవిధంగా తల్లి సపోర్టు తనకు పోయింది.

మొగుడితీరు తనకి అర్థమయింది. వయస్సులో చిన్నది కాబట్టి రెండో పెళ్ళి వాడిని చేసుకోడానికి స్వతహాగా ఇష్టపడదు. కాబట్టి దాన్ని మెప్పించడానికే ఇంత ఖర్చు చేస్తున్నాడని. ఏమీ తెలీనట్లు తను వారించబోయింది. 'ఎందుకండీ, దాని కివన్నీ' అంటూ. 'పాపం చిన్న పిల్ల, సరదా పడుతోంది' అని వెనకేసుకొచ్చాడు. ఏం? తన మీద అంత ఖర్చుపెట్టలేదేం ఇన్నాళ్ళూ?'

ఓసారి యధాలాపంగా అన్నట్లున్నాడు– 'అక్క చెల్లెళ్ళు సవతులయితే గొడవుండదు. సర్దుకుపోతారు' అని. ఎలా సర్దుకుపోతారు? కొత్త పెళ్ళానికి అన్నీ దోచిపెడుతూంటే? దానికి పిల్లలు పుడితే దాన్ని నెత్తిన పెట్టుకుంటాడు' స్వంత చెల్లెలైనా సరే తనని తక్కువగా చూడ మానదు.

ఇంట్లో తను వండి పెడుతున్న అన్నం తింటూనే చెల్లెలు శత్రువులా దాపురించింది.మొగుడి సంగతి సరేసరి. ఇవి చాలవన్నట్లు పక్కవాటా. ఖాళీ అయిందని మొగుడు పురుషోత్తాన్ని తెచ్చిపెట్టాడు.

ఈ మూడు సమస్యల్లోంచి బయటపడడం ఎలాగరా భగవంతుడా? ఆలోచిస్తే ఒకటి తడుతుంది. కానీ చెల్లెలు సహకరిస్తుందా?

పురుషోత్తానికి సంతోషపడాలో, బాధపడాలో తెలియడం లేదు. ఈ ఇంటికొస్తే చాలు రామేశ్వరి వచ్చి పక్కలోకి వాలుతుందనుకొన్నాడు. కానీ రావడం లేదు. అదీ బాధ. తనకోసం వెళ్ళినప్పుడల్లా వాళ్ళ చెల్లెలు మల్లీశ్వరి కనబడి పలకరిస్తోంది. తనంటే ఇంట్రస్టు చూపిస్తోంది. అందుకు సంతోషపడాలా?

మల్లీశ్వరికి తనంటే ఇష్టమవడంలో ఏమాత్రం సందేహం లేదు. అదోలా నవ్వుతుంది. మంచి నీళ్ళ గ్లాసు అందిస్తూ వేళ్ళు తగిలిస్తుంది. తనెదురుగా పైట సవరిస్తూంటుంది. నిజానికి మల్లీశ్వరి రామేశ్వరి కంటె చురుగ్గా, స్టైలుగా కనబడుతుంది. వాళ్ళ బావ ప్రోత్సాహంతో చలాకీగా తిరుగుతుంది. చమత్కారంగా నిర్భయంగా మాట్లాడుతుంది. పాత పరిచయం కొద్దీ రామేశ్వరిని పట్టుకు వేళ్ళాడడం కానీ, మల్లీశ్వరి జిగిబిగిల ముందు రామేశ్వరిని పట్టించుకోనక్కరలేదు. కానీ వాళ్ళ బావ ఊరుకోడేమోనని తన జాగ్రత్తలో తనున్నాడు.

కానీ మల్లీశ్వరి వారం రోజుల క్రితం ఎవరూ లేకుండా చూసి మాటి దగ్గర కాలు తొక్కినప్పుడు ఆశ పుట్టింది. మర్నాడు తను పళ్ళు తోముకుంటూంటే వెనక నుంచి నీళ్ళు చల్లాడు. వెనక్కి తిరిగి వెక్కిరించింది. ఆ రాత్రి జడ గుంజితే గిల్లి వదిలిపెట్టింది. చిన్న మల్లె పొద దగ్గర పుస్తకం పట్టుకుని కూచుంటే తనెళ్ళి అడిగాడు. 'బజారుకెడుతున్నాను. ఏమైనా తేనా?' అని. 'ఓ ఫారిన్ బ్రా తెచ్చిపెట్టు' అంది కన్నుకొడుతూ.

ఇవాళ అది చూపిస్తే మురిసిపోయింది. 'సైజు సరిపోయిందా?' అన్నాడు తను కొంటెగా. "నువ్వే స్వయంగా తొడిగి చూడు" అందామె మరింత



కొంటెగా. "ఎలా?" "ఇవాళ సాయంత్రం బాత్‌రూమ్‌లో" అని వెళ్ళిపోయింది నవ్వు ఆపుకుంటూ.

సాయంత్రం మల్లీశ్వరి జాకెట్టు పురుషోత్తమే ఇప్పాడు. లోపలిది కూడా. కానీ కొత్తది వేయడానికి చాలాసేపు పట్టింది.

"తెచ్చినది తొడిగి చూస్తే చాలు. అరచేత్తో కొలవనక్కరలేదు" అంది మల్లీశ్వరి.

"అలాక్కాదు. ఇది సరిపోకపోతే షాపువాడికి చేత్తో చూపిద్దామని. ఇంతింత, ఇలా ఉంటాయి అని చూపిస్తా"

"అది చూద్దానికి ఇంత సేపా?"

"అబ్బే, రెండింట్లోనూ తేడా ఉందేమోనని పట్టి పట్టి చూస్తున్నా."

ఇంతలో చెట్టు మీదనున్న బుజ్జిగాడు కెవ్వున కేక పెట్టాడు. "ఏంటక్కా– ఏం చేస్తున్నావ్?" అంటూ. పురుషోత్తం, మల్లీశ్వరి చివ్వున పైకి చూశారు. "రామేశ్వరక్క పూలు కోయమంటే చెట్టెక్కా. మీ ఇద్దరూ ఏం చేస్తున్నారు? కలిసి స్నానం చేస్తున్నారా? అంటూ అరుస్తున్నాడు పదేళ్ళ బుజ్జిగాడు.

ఏదీ తొడుక్కునే టైము కూడా లేక పైట భుజాల మీదుగా కప్పుకుని మల్లీశ్వరి బాత్‌రూం తలుపు తీసింది. బుజ్జిగాడు అరుపులకు పోగుపడ్డ పదిమంది జనం ఎదురుగా కనబడ్డారు. వెనకా నక్కిన పురుషోత్తాన్ని బయటకు లాగారు. ఎవరో చెయ్యేత్తారు కూడా.

రామేశ్వరి అడ్డుపడింది. ఇద్దర్నీ చచ్చేట్లా చివాట్లేసింది. పురుషోత్తం తన పెద్దలతో మాట్లాడి మల్లీశ్వరిని పెళ్ళాడతానని అనేదాకా తిట్లు పడుతూనే ఉన్నాయి.

ఆ రాత్రి రామేశ్వరి పురుషోత్తం వాటా కెళ్ళింది. అతను ఎగిరాడు– "అందర్లోనూ అంతలా తిట్టేవు. నీ సంగతి బయటపెడితే ఏం చేసే దానివి?" అని.

"రెడ్ హేండెడ్‌గా పట్టుబడ్డావు. నువ్వేం చెప్పినా దానికి విలువ ఉండదులే. మరి నా చెల్లెలి పరువు నేను కాపాడుకోవద్దా? అయినా నీకు పోయిందేముంది? ఎవరికైనా పెళ్ళయితే ఒక్కతే పెళ్ళాం. నీకైతే ఇద్దరు. ఒకే ఇంట్లో ఉంటాం కాబట్టి ఎవరూ అనుమానించరు. కలిసే అవకాశాలు ఎక్కువ."

"నిజంగానా? ఒప్పుకొంటావా?"

"నువ్వు పెళ్ళికొప్పుకునే మాటయితేనే.."

పురుషోత్తం ఒట్టువేశాడు. చెల్లెలు సమస్య, పురుషోత్తం సమస్య తీరిందన్న ఆనందంతో ఆమె అతనితో మనసారా కలిసింది. పురుషోత్తం గొడవ బయటపడితే తనను వదిలేయడానికి మొగుడికి సాకు దొరికేది. చెల్లెలు కాక వేరే ఎవరైనా సవతిగా వస్తూంటే భర్తతో పోట్లాడ్డానికి తల్లి సహకారం తనకుంటుంది. ఒక్క దెబ్బతో రెండు సమస్యలు పరిష్కారమయ్యేయన్న ఉత్సాహంతో ఏ అరమరికలూ లేకుండా రమించింది.

దాని ఫలితమేనేమో నాలుగు తిరిగే సరికి ఆమె భర్త రెండో పెళ్ళి ప్రయత్నాలు మానుకున్నాడును. ఇప్పుడు.. రామేశ్వరి గర్భవతి. ఆమె చెల్లెలు పెళ్ళి క్రితం నెలే పురుషోత్తంతో జరిగింది. రామేశ్వరి భర్త మల్లీశ్వరి ప్రేమకలాపం విన్నప్పుడే నిరాశపడ్డాడు– ఆమెపై పెట్టిన పెట్టుబడంతా దండగయిందని. ఈసారైనా సరైన వాళ్ళని ఎంచుకోవాలని చూస్తుండగానే రామేశ్వరి గర్భవతయింది. ఇంక రెండో పెళ్ళి ఆలోచనే విరమించుకున్నాడు.

తన మాట విని తను చెప్పిన ప్రకారం చేసినందుకు రామేశ్వరి చెల్లెలికి పట్టుచీర కొనిపెట్టింది పెళ్ళిలో.

ఇదీ రామేశ్వరి కథ. ఆర్నెల్ల తర్వాత తిరిగొచ్చే సరికి మరొకరు...